పూజలో పాల్గొన్న డా.అశోకరాజు కుటుంబ సభ్యులు

సిద్ధార్థలో తిరుప్పావడ సేవ.. ధన్వంతరి యజ్ఞం

నారాయణవనం, న్యూస్‌టుడే: సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న విశ్వగురు మహాసంకల్ప సిద్ధి యాగంలో భాగంగా శనివారం పురోహితులు తిరుప్పావడ సేవ, ధన్వంతరి యజ్ఞాన్ని మనం నిర్వహించారు. ఉదయం తిరుమల మొదట శనివారాన్ని పురస్కరించుకుని శ్రీవేంకటేశ్వరస్వామికి తిరుప్పావడ సేవ నిర్వహించారు. 115 హోమగుండాలతో 115 మంది ఆగమ, వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. సాయంత్రం 'ఆదునికత ఆధ్యాత్మికత సమన్వయం' అనే అంశంపై శ్రీమతి చంద్రశేఖరేంద్ర సరస్వతి ప్రవచనం చేశారు. కేంద్ర సహాయ మంత్రి డా.ఎల్.మురుగన్ యజ్ఞంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. డా.అశోకరాజు మాట్లాడుతూ ధన్వంతరి యజ్ఞం ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆయుష్షు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

గరుడోత్సవ వేళ.. అలిపిరి ఖాళీ

శ్రీవారి గరుడ సేవకు భక్తజనం పోటెత్తడంతో తిరుమల కొండకు వెళ్లే మార్గంలో శనివారం వాహనాల రద్దీకి కళ్లెం వేశారు. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ప్రతినిత్యం కనిపించే ట్రైవేటు వాహనాల సందడే కనిపించలేదు. ట్రైవేటు వాహనాలు, టూరిస్ట్ బస్సులను నగరంలోని పార్కింగ్ కేంద్రాలకు తరలించడంతో అలిపిరి దారిపు ఖాళీగా కనిపించింది. దీంతో తిరుమలకు వెళ్లే భక్తులకు ఆర్టీసీ బస్సులే ఆధారమయ్యాయి. సుమారు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు లింకుకు బస్సెలను నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణమయ్యారు. సాధారణ రోజుల్లో కార్లు, ట్యాక్సీలు, టూరిస్ట్ బస్సులతో రద్దీగా కనిపించే అలిపిరి మార్గం, గరుడసేవ సందర్భంగా ఆర్టీసీ బస్సులతోనే కనిపించడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. - **న్యూస్‌టుడే, తిరుపతి (తిరిచి)**

అందెల రవం.. అంబరమంటిన క్షణం

❖ బ్రహ్మోత్సవాల్లో సింగపూర్ కళాకారుల నృత్యార్చన

ఈనాడు డిజిటల్, తిరుపతి, తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి బ్రహ్మోత్సవాలలో గరుడ వాహనసేవను పురస్కరించుకుని తిరుమాడవీధులు ఆరుదైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభను సంతరించుకున్నాయి. సింగపూర్‌కు చెందిన ప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్యులు, అభినయ నాట్యాలయ వ్యవస్థాపకురాలు ప్రత్యూష. విశాఖపట్నం చెందిన మాతృశ్రీ సాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి నృత్య శిక్షకురాలు డా.నిషితా యాబాజీ తమ బృందంతో ప్రదర్శనలు ఇచ్చి మెప్పించారు.

సింగపూర్‌కు చెందిన కూచిపూడి నృత్యకళాకారుల బృందం

శ్రీవారి సేవ పూర్వజన్మ సుకృతం



శ్రీవారిని ఉన్న భక్తి ప్రసత్తులతో గరుడోత్సవాన్ని పురస్కరించుకుని 20 మంది కళాకారులతో జల్లి నుంచి ఎంతో నిబద్ధతతో శిక్షణ పొందాం. మొత్తం 40 మంది ప్రతినిధుల బృందం సింగపూర్ నుంచి తిరుమలకు చేరుకున్నాం. మొదటిసారిగా శ్రీవారి వాహనసేవ ముందు నృత్యం చేసే అవకాశం లభించడం పూర్వజన్మ సుకృతం. నేను 15 సంవత్సరాలుగా సింగపూర్‌లో కూచిపూడి నాట్యసంస్థను విజయవంతంగా నడుపుతున్నా. ముఖ్యంగా ఆగ్నేషియా ప్రాంతంలో కూచిపూడి ప్రాముఖ్యతను వ్యాప్తిచేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా. ఉద్యోగ బాధ్యతలతోపాటు కళాసేవకు ప్రత్యేకంగా సమయం కేటాయిస్తున్నా. బహుళజాతి సంస్థ(ఎంఎన్‌సీ)లో ప్రాజెక్ట్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ వారాంతంలో పిల్లలకు శిక్షణ ఇస్తున్నా. గతంలో సింగపూర్ పర్యటనకు విచ్చేసిన భారత ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో, ఆలాగే అనేక అంతర్జాతీయ వేదికలపైన ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు పొందా. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ, శ్రీవారి చెంత నాట్యనివేదన గావించడం సంతోషంగా ఉంది - **ప్రత్యూష, ప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్యులు**

అంతర్జాతీయ బృందానికి అరుదైన అవకాశం



బ్రహ్మోత్సవాల్లో విదేశీ నృత్యకళాకారులకు అవకాశం కల్పించడం సంతోషంగా ఉంది. సింగపూర్ నుంచి వచ్చిన కూచిపూడి నృత్యకళాకారులతో పెద్దశేషవాహనం, చిన్నశేషవాహనం, గరుడ, హనుమంత, చంద్ర, సూర్య, అశ్వవాహన ప్రతిరూపాలను కూచిపూడి నృత్య రూపంలో ప్రదర్శించడం ఇదే మొదటిసారి. తితిదే, సింగపూర్ తెలుగు కమ్యూనిటీ సహకారంతో ఈ అవకాశం లభించింది. ఈ ప్రదర్శన కోసం కళాకారులు మూడునెలలు ప్రత్యేకంగా శిక్షణ పొంది ఇక్కడికి వచ్చారు. నాకు కూచిపూడి నృత్యంలో 29 ఏళ్ల అనుభవం ఉంది. 'ఇండియన్ అచీవర్స్ అవార్డు', 'నాట్యరత్న సామ్రాట్' వంటి పలు ప్రసిద్ధ పురస్కారాలు అందుకున్నా. నా తల్లి జ్ఞానకార్జం స్థాపించిన ఈ సంస్థ ద్వారా విశాఖపట్నంతోపాటు సింగపూర్‌లోనూ వందలాదిమంది విద్యార్థులకు శిక్షణ ఇస్తూ భారతీయ కళలను అంతర్జాతీయ స్థాయిలో విస్తరిస్తున్నా. - **డా.నిషితా యాబాజీ, మాతృశ్రీ సాయి ఇన్‌స్టిట్యూట్**

అత్యవసర సేవలకు 5జీ ఫోన్లు

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఈసారి భక్తుల రద్దీ నియంత్రణకు పోలీసు అధికారులు అత్యాధునిక 5జీ జియో ఫోన్లు అందుబాటులోకి తీసుకువచ్చారు. లక్షలమంది భక్తులతో తిరుమలలో మొత్తం సిగ్నల్ జామైనా ఎంసీఎల్ (మిషన్ క్రిటికల్ సర్వీసెస్) ఫోన్లు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనిచేస్తాయి. బటన్ నొక్కిన వెంటనే అవతలి వారితో మాట్లాడుకోవచ్చు. అత్యవసర సమయంలో లైవ్ వీడియోలను, డేటాను వేగంగా చేరవేయవచ్చు. అదనపు ఎస్సీ, డీఎస్పీ స్థాయి అధికారులకు 30 వరకు ఫోన్లు అందుబాటులో ఉంచారు. వీరు తిరుమలలో ఏర్పాటు చేసిన సబ్‌కంట్రోల్ రూమ్‌లు, గరుడ కంట్రోల్ రూమ్, జీఎంసీ కమాండ్ కంట్రోల్ వ్యవస్థలతో అనుసంధానమై పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ కనిపించారు. వీటితోపాటు సీసీ కెమెరాలు, డ్రోన్లు, ఇతర సాంకేతిక వ్యవస్థల ద్వారా రద్దీ, భద్రతా పరిస్థితులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. పోలీసు, తితిదే విజిలెన్స్, ఇంజినీరింగ్ విభాగాల మధ్య వేగవంతమైన సమాచార మార్పిడికి ప్రత్యేక కమ్యూనికేషన్ గ్రూపులను ఏర్పాటు చేసుకున్నారు. - **న్యూస్‌టుడే, తిరుమల**

గ్యాలరీల్లో ఏర్పాట్లపై పరిశీలన

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవంగా జరిగే గరుడవాహన సేవను పురస్కరించుకుని తితిదే చేపట్టిన ఏర్పాట్లను తితిదే ఛైర్మన్ టీఆర్ నాయుడు, ఈఓ ఎం.రవిచంద్ర, అదనపు ఈఓ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు శనివారం పరిశీలించారు. పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులకు కల్పిస్తున్న అన్నప్రసాదం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను వారు స్వయంగా పరిశీలించి భక్తులతో నేరుగా మాట్లాడారు. ఛైర్మన్ మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా తితిదే అదనపు ఈఓ స్వయంగా బ్యాటరీ బగ్గీని నడిపి ఛైర్మన్, ఎస్వీ ఎల్. సుబ్బారాయుడు, సీవీఎస్‌వో మురళీకృష్ణతో కలిసి మాడవీధులుల్లో తిప్పారు. వెంట తితిదే ఎస్వీఎస్ జీ ఛైర్మన్ శ్రీధర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఈఓ ఎం.రవిచంద్ర గ్యాలరీలను పరిశీలించి తితిదే ఏర్పాట్లపై భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.

భక్తులతో మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ టీఆర్ నాయుడు, చిత్రంలో అదనపు ఈఓ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు

రద్దీ నియంత్రణ.. భద్రత కట్టుదిట్టం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి గరుడోత్సవాన్ని పురస్కరించుకుని భారీగా వస్తున్న లక్షలాది మంది భక్తుల రక్షణకు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ మేరకు తితిదే అదనపు ఈఓ వెంకయ్యచౌదరి, ఎస్వీ సుబ్బరాయుడు, సీవీఎస్‌వో మురళీకృష్ణ ప్రత్యేకంగా రద్దీ నియంత్రణ, భద్రతపై దృష్టిసారించి స్వయంగా పరిశీలించారు. సీ ఏసీ-4లో 24/7 కమాండ్ కంట్రోల్ డ్రోన్లు, సీసీ కెమెరాలను సమీక్షించి తితిదే, తిరుమలలో భక్తుల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణకు 4,500 మంది పోలీసు అధికారులు, సిబ్బంది నియంత్రణ, భద్రతపై 15 ఒత్తిడి పాయింట్లను గుర్తించి రద్దీ నియంత్రణకు 250 మంది ప్రత్యేక డ్రైవ్ సిబ్బందిని రంగంలోకి దించారు. ఆన్లి విభాగాల సమన్వయం కోసం ప్రత్యేకంగా కంట్రోల్ నుంచి సీఏసీ-4లో నిర్వహించారు.

సీఏసీ-4లో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తున్న ఎస్వీ సుబ్బరాయుడు

LIC HFL LIC HOUSING FINANCE LTD

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

తిరుపతి విరాయా ఆఫీసు: 13 అంతస్తు, పి.ఎమ్.ఆర్. ప్లాజా, డి.నం. మునగాల రోడ్డు, తిరుపతి-517501, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 0877-2227950

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న మరి దిగువ సంతకదారుడు సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన యొక్క నియమం 3 త్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన బుణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయబడ్డాయనీ ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీనీ సదా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ బుణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలంచేసినందు, ఈ దిగువ చెప్పబడిన సంతకదారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 తో కలిపి చదవబడే నిబంధన 8 త్రింద **భౌతికముగా స్వాధీనము** చేసికొనియున్నారు.

1) బుణగ్రహీత : శ్రీమతి జి. మహిత & సహ-బుణగ్రహీత : శ్రీ పి. మధుసూదన రెడ్డి
లోన్ ఖాతా నెం : 711300007624 సంప్రదించుచుట్టు: 98496 87856
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఎ: రిజిస్ట్రర్ సేల్ డీడ్ నెం.1922/2017, తేది.27/10/2017 : చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, కొట్టాయిదు సబ్-జిల్లా, కొట్టాయిదు మండలం, ఉడుమగుంట - చిలుకూరు కుంద్రిగ సర్వే గ్రామంలోని సర్వే నెలలు.38/1 (15 సెంట్లు) మరియు 38/2 (82 సెంట్లు)లో విస్తరించి ఉన్న మొత్తం విస్తీర్ణం ఏ. 0.97 సెంట్లు భూమి స్థలం ఫ్లాట్ నెం.9. **హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** ఎమ్. భక్తవత్సలం నాయుడు గారి ఇల్లు, **పడమర:** APSEB ప్రభావి గోడ, **ఉత్తరం:** శ్రీ వినాయకుడు స్వామి గుడి.
షెడ్యూల్-బి: షెడ్యూల్-సి నందు పేర్కొన్న సొయి బకాయి అడ్జస్ట్‌మెంట్‌నందు మొత్తం విస్తీర్ణం 322.16 చ.గజాల స్థలంలోని 1/8 వంతు సమానమైన అవిభాజ్యమైన సహా 40.27 చ.గజాలలోగల భూమి మరియు ఉమ్మడి మిగిలిభాగం కొరకు సొయి బకాయిలోని కామన్ ఫ్లాట్లు.
షెడ్యూల్-సి: "ఎ" షెడ్యూల్ ఆస్తి నందు సొయి బకాయి మొదటి అంతస్తులోని విస్తీర్ణం 1284 చ.అడుగులతో (కామన్ ఏరియాతో కలిపి) ఫ్లాట్ నెం.102 మరియు ఇందులో 100 చ.అడుగుల కార్ పార్కింగ్ స్థలంతో కలుపు. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం:** శూన్యస్థానం, **పడమర:** శూన్యస్థానం, **ఉత్తరం:** శూన్యస్థానం.
బ్యాంక్ వివరములు : Beneficiary Name: LIC HOUSING FINANCE LTD
Branch Name: HDFC BANK, Account Number:- LHFLVW71130000007624,
IFSC Code:- HDFC0000109, Property Id:- VW71130000007624
రిజర్వు ధర : రూ.33,30,000/- ధరావతు : రూ.3,33,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

2) బుణగ్రహీతలు : శ్రీమతి టి. సెల్వి మరియు శ్రీ టి. సందీప్ కుమార్ (లేటు టి. దివ్యస్వామి యొక్క కుమారుడు & చట్టపరమైన వారసుడు), శ్రీ టి. అజయ్ కుమార్ (లేటు టి. దివ్యస్వామి యొక్క కుమారుడు & చట్టపరమైన వారసుడు).
లోన్ ఖాతా నెం : 711300008876 సంప్రదించుచుట్టు: 98496 87856
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-బి: రిజిస్ట్రర్ సేల్ డీడ్ నెం.2711/2018 : చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రెవెన్యూ డివిజన్, పుత్తూరు సబ్-డివిజన్, పుత్తూరు మున్సిపాలిటీ & మండలం, పుత్తూరు టౌన్, పుత్తూరు గ్రామ, గోపిందపాలెం గ్రామం, పాత దాగు నెం.16, కొత్త దాగు నెం.32, న్యూ వీనర్స్ కాలనీ, నర్సే నెం.222-20, కొత్త డోర్ నెం.22-156/1 నందు విస్తీర్ణం 68 చ.గజాలలోగల స్థలం మరియు అందులో నిర్మించిన భవనం. **హద్దులు: తూర్పు:** పెద్దమోటో మెదిలి & ఖతరుల ఇల్లు, **దక్షిణం:** న్యూ వీనర్స్ కాలనీ ఎక్స్‌టెన్షన్ పేజీ, **పడమర:** పక్కింట్లు ఇల్లు & గోడ, **ఉత్తరం:** పి. కాలజ్ ఇల్లు & కారదయ్య మరియు ఇతరుల స్థలం.
బ్యాంక్ వివరములు : Beneficiary Name: LIC HOUSING FINANCE LTD
Branch Name: HDFC BANK, Account Number:- LHFLVW71130000008876,
IFSC Code:- HDFC0000109, Property Id:- VW71130000008876
రిజర్వు ధర : రూ.15,30,000/- ధరావతు : రూ.1,53,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

3) బుణగ్రహీతలు : శ్రీ యు. భక్తవత్సల & శ్రీమతి జి. కాంతి, లోన్ ఖాతా నెం : 711300010934, సంప్రదించుచుట్టు: 98496 87856
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఎ: రిజిస్ట్రర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1058/2020 : చిత్తూరు జిల్లా, శ్రీకాళహస్తి, గురవ్రమండల్ హాస్పిటల్ దగ్గర, వాడ్డు నెం.8, హాయిరుబాబు వీధి రెసిడెన్షియల్ ఏరియా, నర్సే నెం.164/3 నందు "**తితిలి ఎపర్ట్**" 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.302 ఆస్తి మరియు పార్కింగ్ ఈ త్రింది విధంగా ఉన్నాయి:
ఎ-షెడ్యూల్: చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా తిరుపతి, శ్రీకాళహస్తి టౌన్, మున్సిపల్ కన వార్డు, హాయిరుబాబు వీధి రెసిడెన్షియల్ ఏరియా నెం.8-616/00, నర్సే నెం.164/3 నందు విస్తీర్ణం 10808.01 చ.అడుగుల లోగల 1200.89 చ.గజాలలోని స్థలం. **హద్దులు: ఉత్తరం:** కె. గణపతిరావు & కె. (శీలమ్మ) గార్డ భాళీ స్థలం, **దక్షిణం:** 30 అడుగు వెడల్పు గల రోడ్డు, **తూర్పు:** రోడ్డు, **పడమర:** 30 అడుగు వెడల్పు గల రోడ్డు. తూర్పు-పడమర ప్రవేశ 96 ½ అడుగు మరియు ఉత్తర-దక్షిణం ప్రవేశ 112 అడుగు కలదు.
బి-షెడ్యూల్: మొత్తం విస్తీర్ణం 1200.89 చ.గజాల స్థలంలోని సమానమైన అవిభాజ్యమైన వాటా 38 చ.గజాలు భూమి నందు "**తితిలి ఎపర్ట్**" లోని కామన్ ఏరియా వినియోగించుకునే ఉమ్మడి హక్కు కలదు.
సి-షెడ్యూల్: 3వ అంతస్తులో విస్తీర్ణం 890 చ.అడుగులలోని ఫ్లాట్ మరియు ఉమ్మడి ఏరియాలతో కలిపి ఫ్లాట్ నెం.302 కలదు. **హద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం.301, **దక్షిణం:** శూన్యస్థానం & ఉమ్మడి లిఫ్ట్, **తూర్పు:** శూన్యస్థానం, **పడమర:** కామన్ కారిడార్.
బ్యాంక్ వివరములు : Beneficiary Name: LIC HOUSING FINANCE LTD
Branch Name: HDFC BANK, Account Number:- LHFLVW71130000010934,
IFSC Code:- HDFC0000109, Property Id:- VW71130000010934
రిజర్వు ధర : రూ.28,20,000/- ధరావతు : రూ.2,82,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

4) బుణగ్రహీతలు : శ్రీమతి కె. వెంకటమ్మచుట్టు, సహ-బుణగ్రహీతలు: శ్రీ జి. గురవయ్య & శ్రీమతి జి. విజయలక్ష్మి
లోన్ ఖాతా నెం : 711300007909 సంప్రదించుచుట్టు: 98496 87856
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఎ: సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.863/1973, తేది.31/08/1973 : చిత్తూరు జిల్లా, పుత్తూరు సబ్-జిల్లా, పుత్తూరు మండల్ నం.30, పుత్తూరు గ్రామ భాతాలు, రామాలయ గారి కాలనీ, డి నెం.10-90, సర్వే నెం.12/1 నందు విస్తీర్ణం 87 చ.గజాలు లేదా సమానమైన 72.74 చ.మీటరులలోని రెసిడెన్షియల్ స్థలంతో కలిపి. **హద్దులు: తూర్పు:** రాజ్యమ్మ గారి భాళీ స్థలం, **దక్షిణం:** అరుంధతమ్మ గారి ఇల్లు, సుబ్రహ్మణ్యమ్మ గారి ఇంటి కొనుగోలు, రొరొస్వామి నాయుడు గారి భాళీ స్థలం మరియు స్వామినాయిగారి లేఔట్, **పడమర:** గురువప్పా నాయుడు గారి దగ్గర్నుంచుకునికి పక్కనుండిన స్థలం, **ఉత్తరం:** పిరి కొరకు దరిలిన స్థలం.
బ్యాంక్ వివరములు : Beneficiary Name: LIC HOUSING FINANCE LTD
Branch Name: HDFC BANK, Account Number:- LHFLVW71130000007909,
IFSC Code:- HDFC0000109, Property Id:- VW71130000007909
రిజర్వు ధర : రూ.33,21,000/- ధరావతు : రూ.3,32,100/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి తనిఖీ కొరకు మరియు ఆస్తి డాక్యుమెంట్స్ హోలోహాంబుల కొరకు తేది & సమయం	25.09.2026, ఉ॥ 10:30 గంటల నుంచి సా॥ 04:00 గంటల మధ్యన
ఆన్‌లైన్ టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది	13.10.2026 సా॥ 05.00 గంటల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	14.10.2026 ఉ॥ 11.00 గంటల నుండి మ॥ 1.00 గంటల వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు ఫైన్ చెల్లుబడిన ఆఫర్/ / అక్షరం (SARFAESI, చట్టం 2002 నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తమకు చెప్పిన నిబంధనలు) కొరకు బిడ్ చేసిన ఏ బిడ్డరుగా పరిణమిస్తే పాటూ, ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "వున్నన్న విధన ఆస్తులు" అనాగా" & "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పైకొనగోలు చేయుటకు అర్హత గల బిడ్డరు నుండి ఆన్లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డులు ఆహ్వానిస్తున్నాము.
వేలం ద్వారా విక్రయం చేయు నియమములు & నిబంధనలు మరి దిగువన చెప్పబడినవి:
1) "వున్నన్న విధన ఆస్తులు" అనాగా, "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఎవైతే ఉన్నదో అదే" మరియు "బ్రతికిన దేలబడిన" ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించడమను మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి హౌసింగ్ ఫైనాన్స్ వారిచే నియమించ బడిన సర్వీస్ ప్రొవైడర్ "**M/s. C1 India Pvt Ltd**" వారిచే నిర్వహించబడును. 2) అనర్హత గల బిడ్డరు తమ పేరిట దుబయిగా మా రిజర్వుతో https://bankeauctions.com నందు నమోదు చేసుకొనవలసి యున్నది యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించి ఇ-వేలం విధానం ద్వారా ప్రొవైడర్ యొక్క ఆన్‌లైన్ వేదిక కొరకు అనర్హత గల అర్హత కలిగిన బిడ్డరు మా సర్వీస్ ప్రొవైడర్ M/s. C1 India Pvt Ltd వారిని సంప్రదించవలసిన మరియు సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ ఫణిత్ కృష్ణ, ఫోన్: 99481 82222, ఇ-మెయిల్ ఐడి: andhra@c1india.com. 3) అనాలిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "**M/s. C1 India Pvt Ltd**" వారి https://bankeauctions.com పెజీలో చర్చించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి హరి రియమ నిబంధనలు తెలుసుకొనవచ్చును. 4) ఇతర వివరములకు సంప్రదించండి.. సేమ: శ్రీ ఆదామ్ కృష్ణుడు, ఫోన్: 98496 87856.
* వేలం యొక్క ఆర్డర్ ఇతర నియంధనలు మరియు షరతులు కొరకు అధికారిక వెబ్‌సైట్ - https://online.lichousing.com/eauction/ లో అనుబంధం 2గా పేర్కొనబడ్డాయి.
తేది: 11.09.2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, ఎల్.ఐ.సి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీవారి సేవలో ఆర్టీసీ

తిరుపతి బస్టాండులో భక్తుల రద్దీ

తిరుపతి (ఆర్టీసీ), న్యూస్‌టుడే: శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన గరుడసేవ సందర్భంగా ఆర్టీసీ యంత్రాంగం పటిష్ఠ చర్యలు తీసుకుంది. భక్తులకు ఆటంకం లేకుండా నిరంతరాయ సేవలను అందించింది. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం తిరుపతి బస్‌స్టేషన్‌నందిగా ఏడుకొండల బస్టాండ్, అలిపిరి బాలాజీ బస్టాండ్ వద్ద నిత్యం బస్సులను అందుబాటులో ఉంచారు. నగరంలోని కారు, ద్విచక్ర వాహనాల పార్కింగ్ స్థలాల నుంచి నేరుగా తిరుమలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. శనివారం వేకువజామున 3 గంటల నుంచి తిరుపతి- తిరుమల మధ్య బస్సుల రాకపోకలు ప్రారంభమయ్యాయి. గంటకు 4-6వేల మంది చొప్పున తిరుపతి నుంచి తిరుమలకు చేరుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 2,392 రౌండ్ ట్రిప్పులో 87,259 మంది తిరుపతి- తిరుమల మధ్య రాకపోకలు సాగించారు. సాయంత్రం ఆరు గంటల సమయానికి 3,619 రౌండ్ ట్రిప్పులో 1,31,793 మంది, రాత్రి 11 గంటల సమయానికి 5,016 రౌండ్ ట్రిప్పులో 1,80,557 మంది భక్తులకు ఆర్టీసీ రవాణా సేవలను అందించింది.

శ్రీవారిని దర్శించుకున్న మాజీ న్యాయమూర్తి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని మధ్యప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకటరమణ శనివారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు.

ఆలయం ఎదుట జస్టిస్ దుప్పల వెంకటరమణ తదితరులు

స్వచ్ఛతలో తిరుపతిదే అగ్రస్థానం

తిరుపతి(నగరపాలక), న్యూస్‌టుడే: స్వచ్ఛతలో తిరుపతిదే అగ్రస్థానమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వస్థ ఆంధ్ర కార్యక్రమంలో ఆయనతోపాటు కమిషనర్ ఎం.అరుకృష్ణ పాల్గొన్నారు. ఎస్వీనీ కాలనీలోని మాల్యాదీగుండం కాలువను శుభ్రం చేసి మొక్కలు నాటారు. స్వచ్ఛత ఉన్న చోటే ఆరోగ్యం ఉంటుందని, ఆరోగ్యం ఉన్న చోటే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే తెలిపారు. మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, మన వీధిని, మన కాలనీని, మన నగరాన్ని అంతే బాధ్యతతో పరిశుభ్రంగా ప్రతిఒక్కరూ ఉంచుకోవాలని సూచించారు. కుటుంబ నేతలు పనబాక లక్ష్మి, సుగుణమ్మ, నరసింహా యాదవ్, రుద్రకోటి సదాశివం, మహేష్ యాదవ్, జె.వి.శ్రీనివాస్, ఆర్బీ మునికృష్ణ, అన్నా ఆనంద తదితరులు పాల్గొన్నారు.

మాల్యాదీ గుండం కాలువను శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎం.అరుకృష్ణ

పార్కింగ్ కేంద్రాలకు రాని బస్సులు



పార్కింగ్ కేంద్రంలో ద్విచక్ర వాహనాలు

తిరుపతి(నేరవార్తలు), న్యూస్‌టుడే: అన్ని దారుల నుంచి వచ్చిన భక్తులు అలిపిరి బాట పట్టారు. శ్రీవారికి అత్యంత ఇష్టమైనదైన గరుడ వాహన సేవ చూసి తరించేందుకు భక్తులు తరలి బయలుదేరారు. నగర, దూర ప్రాంతాల భక్తులు తమ వాహనాలను నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. అటు తిరుమలలో పార్కింగ్ నిండుకోవడంతో శనివారం మధ్యాహ్నం నుంచే ట్రైవేట్ వాహనాలను అలిపిరి వద్ద అడ్డుకున్నారు. ఇస్కాన్‌లోని పార్కింగ్ కేంద్రంలో సుమారు 330 ట్రైవేటు వాహనాల పార్కింగ్ చేశారు. అక్కడికి ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో నడుచుకుంటూ బాలాజీ లింకు బస్టాండుకు చేరుకుని బస్సుల్లో వెళ్లారు. నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ మైదానం